



# మన పరిచర్యను మార్చగల ఉద్దేశము

*పరిచర్య చేయుటకు అనేక ఉద్దేశ్యాలు ఉండగా, పరిచర్య చేయుటలో మన ప్రయత్నాలు ఇతరులు లోతైన వ్యక్తిగత మార్పును సాధించుటకు మరియు రక్షకుని వలే ఎక్కువగా మారుటకు సహాయపడాలనే కోరిక చేత నడిపించబడాలి.*

రక్షకుడు చేసినట్లుగా మనము ఇతరులను ప్రేమించినప్పుడు, ఆయన చేసినట్లుగా మనము వారికి సహాయపడాలని కోరతాము. మంచి కాపరిగా, ఆయన అర్ధవంతమైన పరిచర్యకు ఉత్కృష్టమైన మాదిరి.

ఆయన వలే మన పరిచర్య చేయుటను నమూనీకరించుటలో, ప్రేమించుటకు, పైకెత్తుటకు, సేవ చేయుటకు, మరియు దీవించుటకు ఆయన ప్రయత్నాలు తక్షణ అవసరతను తీర్చుట కంటే ఉన్నతమైన లక్ష్యమును కలిగియున్నవని జ్ఞాపకముంచుకొనుట ముఖ్యమైనది.

నిశ్చయముగా ఆయన వారి అను-దిన అవసరతలను ఎరుగును మరియు వారి ప్రస్తుతపు బాధపై కనికరము కలిగియున్నాడు. కనుక ఆయన స్వస్థపరిచాడు, ఆహారమిచ్చాడు, క్షమించాడు, మరియు బోధించాడు. కానీ ఆయన తక్షణ అవసరాలను తీర్చుట కంటే ఎక్కువగా చేయాలని కోరాడు (యోహాను 4:13–14 చూడుము). ఆయన చుట్టూ ఉన్నవారు ఆయనను వెంబడించాలని (లూకా 18:22; యోహాను 21:22 చూడుము), ఆయనను తెలుసుకోవాలని (యోహాను 10:14; సిద్ధాంతం మరియు నిబంధనలు 132:22–24 చూడుము), మరియు వారి దైవిక సాధ్యతను చేరుకోవాలని ఆయన కోరాడు (మత్తయి 5:48 చూడుము). నేడు కూడా అదే నిజమైనది (సిద్ధాంతం మరియు నిబంధనలు 67:13 చూడుము).

మనము ఇతరులను దీవించగల లెక్కలేనన్ని విధానములున్నాయి, కానీ మన పరిచర్య యొక్క చివరి లక్ష్యము ఇతరులు రక్షకుని తెలుసుకొని, ఆయన వలే మారుటకు సహాయపడినప్పుడు, ప్రభువును తెలుసుకొనుటకు మన పొరుగువారికి మనము బోధించాల్సిన అవసరములేని రోజు వైపు మనము పనిచేస్తున్నాము, ఎందుకనగా మనమందరము ఆయనను ఎరుగుదుము (యిర్మీయా 31:34 చూడుము).

**రక్షకుని యొక్క దృష్టి కేవలము తక్షణ అవసరాలను కంటే ఎక్కువపై ఉన్నది.**

- కొందరు వ్యక్తులు వారి స్నేహితుడిని పక్షవాతమునుండి స్వస్థపరచుటకు యేసు వద్దకు తీసుకొని వచ్చుటకు గొప్ప ప్రయత్నాలు చేసారు. చివరకు రక్షకుడు అతడిని స్వస్థపరిచాడు, కానీ ఆయన అతడి పాపముల నుండి క్షమించుటకు ఎక్కువ ఆసక్తి కలిగియున్నాడు (లూకా 5:18–26 చూడుము).
- వ్యభిచారములో పట్టబడిన స్త్రీని జనులు రక్షకుని వద్దకు తెచ్చినప్పుడు, ఆయన నిందించుటను ఆపివేయుట

శారీరకంగా ఆమె జీవితాన్ని రక్షించింది. కానీ ఆమెను "వెళ్లి, ఇక పాపము చేయకుము " అని చెప్పుచూ, ఆయన ఆమెను ఆత్మీయంగా కూడా రక్షించాలని కోరాడు, (యోహాను 8:2–11 చూడుము).

- ఆయన స్నేహితుడైన లాజరును స్వస్థపరచుటకు యేసును రమ్మని మరియ మరియు మార్త కబురు పంపారు. అనేక సందర్భాలలో ఇతరులను స్వస్థపరచిన యేసు, లాజరు చనిపోయేంత వరకు ఆయన వెళ్ళుట ఆలస్యము చేసారు. కుటుంబము కోరుచున్న దానిని యేసు ఎరుగును, కానీ లాజరును మరణము నుండి లేపుటలో, ఆయన దైవత్యమును గూర్చి వారి సాక్ష్యములను ఆయన బలపరిచాడు (యోహాను 11:21–27 చూడుము).

ఈ జాబితాకు ఏ ఇతర మాదిరులను మీరు చేరుస్తారు?

## మనమేమి చేయగలము?

రక్షకుని వలే అగుటకు ఇతరులకు సహాయపడుట మన ఉద్దేశ్యమైతే, అది మనము పరిచర్య చేయు విధానమును మార్చును. పరిచర్య చేయుటకు మన ప్రయత్నాలను ఈ అవగాహన నడిపించగల కొన్ని విధానములు ఇక్కడున్నాయి.

### *ఆలోచన 1: సేవను రక్షకునితో చేర్చుము*

మేలు చేయుటకు మన ప్రయత్నములన్నీ విలువైనవి, కానీ రక్షకునితో దానిని చేర్చుట ద్వారా మన సేవను మెరుగుపరచుటకు అవకాశముల కొరకు మనము వెదకగలము. ఉదాహరణకు, మీరు పరిచర్య చేయు కుటుంబానికి ఆరోగ్యము సరిగా లేనియెడల, ఒక భోజనము సహాయకరంగా ఉండవచ్చు, కానీ ప్రేమను చూపే మీ సాధారణమైన వ్యక్తీకరణ వారి కొరకు రక్షకుడు కలిగియున్న ప్రేమను గూర్చి మీ సాక్ష్యము చేత అనేకముగా చేయబడవచ్చును. తోట పనితో మీ సహాయము గ్రహించబడును, కానీ బహుశా ఒక యాజకత్వ దీవెనను ఇవ్వచూపుటతో ఎక్కువ అర్ధవంతమైనదిగా చేయబడగలదు.

పన్నెండుమంది అపోస్తులుల కూటమిలోని ఎల్డర్ నీల్ ఎల్. ఆండర్సన్ బోధించారు: "సహృదయముగల ఒక వ్యక్తి ఎవరికైనా ఒక టైరు బాగు చేయుటకు, గది సహచరుని, వైద్యుని వద్దకు తీసుకొని వెళ్ళుటకు, విచారముగా ఉన్నవారితో కలిసి భోజనము చేయుట, లేక రోజును ప్రకాశవంతము చేయుటకు పలుకరించుట లేక చిరునవ్వు నవ్వుటకు సహాయపడగలడు.

"అయితే మొదటి ఆజ్ఞను వెంబడించువాడు సహజంగా వీటిని సేవ యొక్క ముఖ్యమైన చర్యలకు చేర్చును."[1]

### ఆలోచన 2: నిబంధన బాటపై దృష్టిసారించుట

సంఘ అధ్యక్షునిగా మొదటిసారి సభ్యులతో మాట్లాడినప్పుడు, అధ్యక్షులు రస్సెల్ ఎమ్. నెల్సన్ ఇలా చెప్పారు, "నిబంధన బాటపై నిలిచియుండుము." నిబంధనలు చేసి, పాటించుట "లభ్యమయ్యే ప్రతీ ఆత్మీయ దీవెన మరియు విశేషావకాశమునకు ద్వారము తెరచును."[2]

కడవరి-దిన పరిశుద్ధులుగా, మనము బాప్తీస్మము పొందాము, నిర్ధారించబడ్డాము, మరియు పరిశుద్ధాత్మ యొక్క వరమును పొందాము. యోగ్యతగల పురుష సభ్యులు యాజకత్వమును పొందుతారు. మన ఎండోమెంట్ కొరకు మరియు కుటుంబాలుగా శాశ్వతంగా కలిసి బంధింపబడుటకు మనము దేవాలయమునకు వెళతాము. ఈ రక్షించే విధులు మరియు వాటి సంబంధిత నిబంధనలు ఆయన వలే అగుటకు మనకు అవసరము, ఆవిధంగా మనము ఆయనతో ఉండగలము.

ఇతరులు తమ నిబంధనలు పాటించుటకు మరియు భవిష్యత్తు నిబంధనలు చేయుటకు సిద్ధపరచుటకు మనము సహాయపడినప్పుడు ఆ బాట వెంబడి వారికి సహాయపడుటలో మనము ముఖ్యమైన పాత్రను కలిగియుండగలము.[3] మీరు సేవ చేయు వ్యక్తులు లేక కుటుంబాలు వారికి అవసరమైన తరువాత విధిని పొందుటకు మీరు ఏవిధంగా సహాయపడగలరు? దీని అర్ధము ఒక తండ్రి తన కూతురికి బాప్తీస్మమిచ్చుటకు సిద్ధపరచుటలో సహాయపడుట, తరువాత చేయబోయే నిబంధనల యొక్క దీవెనలను వివరించుట, లేక సంస్కారములో పాల్గొనుచుండగా మన నిబంధనలను క్రొత్తవిగా చేయుటకు ఎక్కువ అర్ధవంతమైన అనుభవమును కలిగియుండు విధానములను పంచుకొనుట కావచ్చు.

### ఆలోచన 3: ఆహ్వానించుము మరియు ప్రోత్సహించుము

తగినప్పుడు, మీరు శ్రద్ధ తీసుకొను వారి మార్పు గురించి మరియు ఎక్కువగా క్రీస్తు వలే ఉండు ప్రయత్నాలను గూర్చి సంప్రదించుము. వారిలో మీరు చూసి, మెచ్చుకొను బలములను వారు తెలుసుకోనియ్యుము. వారు ఎక్కడ మెరుగుపరుచుకోవాలని వారు అనుకుంటున్నారో కనుగొనుము మరియు మీరేవిధంగా సహాయపడగలరో మాట్లాడుము. (మీరు పరిచర్య చేయు వారితో కలిసి సంప్రదించుటకు అధికము కొరకు, "వారి అవసరతలను గూర్చి సంప్రదించుము," లియహోనా, సెప్టెంబ. 2018, 6—9) చూడుము.

రక్షకుని వెంబడించుటకు మరియు వారి దైవిక సాధ్యతను చేరుకొనుటకు వారికి సహాయపడుటకు ఆయనను అనుమతించుటకు వారిని ఆహ్వానించుటకు భయపడకుము. వారియందు మీ విశ్వాసము మరియు ఆయనయందు మీ విశ్వాసమును గూర్చి వ్యక్తీకరణతో జతపరచబడినప్పుడు, ఈ ఆహ్వానము జీవితమును మార్చేదిగా ఉండగలదు.

## ఇతరులు క్రీస్తు వైపు అభివృద్ధి చెందుటకు మనము సహాయపడగల ఆరు విధానములు

నిబంధన బాట వెంబడి జీవితమును మెరుగుపరచుటకు మరియు అభివృద్ధి చెందుటలో ఇతరులకు సహాయపడుటకు క్రింద సూచనలున్నాయి. (ఎక్కువ

ఉపాయముల కొరకు, నా సువార్తను ప్రకటించుడి, 11 అధ్యాయము చూడుము.)

1. **పంచుకొనుము.** అవంతరాలను లక్ష్యపెట్టకుండా సువార్త సూత్రములను జీవించుట ద్వారా ఆయనకు దగ్గరగా జీవించుటకు మీరు ప్రయత్నించినప్పుడు, రక్షకుడు మీకు ఏవిధంగా సహాయపడ్డారో పంచుకొనుటలో నిజాయితీగా ఉండుము మరియు ధైర్యముగా ఉండుము.
2. **దీవెనలు వాగ్దానము చేయుము.** మారటానికి జనులకు ఒక కారణము అవసరము అది మారకుండా ఉండే కారణముల కంటే ఎక్కువ నిర్బంధించేది. ఒక క్రియతో సంబంధించిన దీవెనలను వివరించుట శక్తివంతమైన ప్రేరేపణను ఇవ్వగలదు (సిద్ధాంతము మరియు నిబంధనలు 130:20–21 చూడుము).
3. **ఆహ్వానించుము.** ఒక సువార్త సూత్రమును జీవించుట అది సత్యమని ఒక సాక్ష్యమును తెచ్చును (యోహాను 7:17 చూడుము) మరియు లోతైన పరివర్తనకు దారితీయును.[4] దాదాపు ప్రతీ పరస్పర సంబంధము వారు అభివృద్ధి చెందుటకు సహాయపడే ఏదైనా చేయుటకు ఒక సాధారణమైన ఆహ్వానమును కలిగియుండవచ్చు.
4. **కలిసి ప్రణాళిక చేయుట.** మారుటకు వారి ఒడంబడికను విజయవంతంగా నిలుపుకొనుటకు వారి కొరకు ఏమి జరగాల్సినవసరమున్నది? మీరేలా సహాయపడగలరు? ఒక ప్రత్యేకమైన సమయములోనే ఏదైనా జరగాల్సిన అవసరమున్నదా?
5. **బలపరచుము.** సహాయపడినప్పుడు, వ్యక్తులు ప్రేరేపించబడి, గెలుపొందటానికి సహాయపడగల జనుల యొక్క సహాయపడే నెట్‌వర్క్‌ను పెంపొందించుము. మనందరికి ఒక సంతోషపరచే నాయకుడు అవసరము.
6. **వెంబడించుము.** అభివృద్ధిని క్రమంగా పంచుకొనుము. ప్రణాళికపై దృష్టిసారించుము కాని అవసరమైతే దానిని శుద్ధి చేయుము. ఓపిక, పట్టుదల కలిగియుండుము మరియు ప్రోత్సహించే వారిగా ఉండుము. మార్పు సమయాన్ని తీసుకొనవచ్చు.

**అమలుపరచుటకు ఆహ్వానము**

వారి మార్పును లోతుగా చేయగల మరియు రక్షకుని వలే ఎక్కువగా మారుటకు సహాయపడగల --- పరిచర్య చేయుటకు మీ చిన్న, పెద్ద, రెండు ప్రయత్నాల విధానాలను పరిశీలించుము.

"పరిచర్య చేయు సూత్రముల" వ్యాసములు ఒకరినొకరి కొరకు శ్రద్ధ తీసుకొనుటను నేర్చుకొనుటకు మనకు సహాయపడుటకు ఉద్దేశించబడినవి----దర్శనములందు సందేశములుగా పంచుకొనబడుటకు కాదు. మనము సేవ చేయువారిని మనము తెలుసుకోగలిగినప్పుడు, మన శ్రద్ధ మరియు కనికరమునకు అదనముగా వారికి ఏ సందేశము అవసరమగునో తెలుసుకొనుటకు పరిశుద్ధాత్మ మనల్ని ప్రేరేపించును.

**వివరణలు**


1. Neil L. Andersen, "A Holier Approach to Ministering" (Brigham Young University devotional, Apr. 10, 2018), 3, speeches.byu.edu.
2. Russell M. Nelson, "As We Go Forward Together," Liahona, Apr. 2018, 7.
3. See Henry B. Eyring, "Daughters in the Covenant," Liahona, May 2014, 125–28.
4. See David A. Bednar, "Converted unto the Lord," Liahona, Nov. 2012, 106–109.


© 2019 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/18. అనువాద ఆమోదము : 6/18. *Ministering Principles, January 2019*. పరిచర్య సూత్రముల యొక్క అనువాదము, జనవరి 2019. Telugu, 15762 421